# ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 75 EDITOR:CHERUKU UPENDAR, DATE : SATURDAY 15 JULY 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 75, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 15 జూలై 2023 పేజీలు : 4 వెల : 5/-


ఫ్రాన్స్ అత్యున్నత
## పురస్కారం అందుకున్న మోడీ

న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు



ప్రధాని నరేంద్ర మోదీ రెండురోజుల పర్యటన నిమిత్తం ఫ్రాన్స్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే గురువారం ప్యారిస్‌లో ల్యాండ్ అయిన ప్రధానికి అరుదైన గౌరవం

మిగతా 2లో...

# జయహో ఇస్రో



● చంద్రయాన్ 3 గ్రాండ్ సక్సెస్ ● ప్రధాన మంత్రి మోదీ మోడీ అభినందనలు

● ఇస్రో శాస్త్రవేత్తల అవిశ్రాంత కృషి తొలిదశ విజయవంతం



నెల్లూరు- ప్రభాత సూర్యుడు

జాబిల్లి రహస్యాలను మానవాళికి అందించే అపురూప కార్యం విజయవంతమయ్యింది. ఒకటీ రెండూ కాదు.. నాలుగేళ్ళ ఇస్రో శాస్త్రవేత్తల అవిశ్రాంత కృషి తొలిదశ విజయవంతంగా పూర్తయ్యింది. మానవ మేథస్సుకు మచ్చుతునకలాంటి చంద్రయాన్-3 రాకెట్ నింగిలోకి దూసుకెళ్ళింది. శాస్త్రవేత్తల కరతాళ ధ్వనుల మధ్య ఆనందం అంబరాన్నంటింది. నింగికేగిన చంద్రయాన్ ? 3 యావత్ భారతాన్ని నిబిడాశ్చర్యంలో ముంచేస్తూ భారత కీర్తి పతాకను దశదిశలా చాటింది. మూడు దశలు పూర్తిచేసుకొని.. విజయవంతంగా నింగిలోకి దూసుకెళుతోంది. మధ్యాహ్నం 2.35 నిముషాలకు నింగిలోకి దూసుకుపోయిన చంద్రయాన్ 3 స్పేస్‌క్రాఫ్ట్...విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. చంద్రయాన్ 3 బరువు 3,921కిలోలు. భూమి నుంచి చంద్రుడి వరకూ దాదాపు 4 లక్షల కిలోమీటర్ల వరకూ ప్రయాణిస్తుంది. దీన్ని బాహుబలి రాకెట్‌గా చెప్పిన ఇస్రో ఆ తరవాత దానికి ఒజీబీనిఇఃష్ట్ర ఎవష్ట్రతిఇఃశ్రీవ ఓజీతీని 3 గా పేరు పెట్టింది. దీని బరువు 642 టన్నులు. జాబిల్లిలోని రహస్య జాడలు కనుక్కునేందుకు చంద్రాయన్ -3 నింగిలోకి దూసుకెళుతోన్న దృశ్యాలు యావత్ భారతావనిని సంభ్రమాశ్చర్యాల్లో ముంచేశాయి. మొదటి దశను దాటి రెండో దశలోకి ప్రవేశించింది. రాకెట్ ప్రయోగాన్ని 3 దశల్లో నిర్వహిస్తుండగా.. చంద్రయాన్-3 ల్యాండర్, రోవర్‌ను ఎల్‌వీఎం రాకెట్ నింగిలోకి మోసుకెళ్తుంది. 40 రోజుల పాటు సుదీర్ఘ ప్రయాణం సాగనుంది. సుమారు 3.84 లక్షల కిలోమీటర్లు ప్రయాణించనుంది. భూకక్ష్యలో 24 రోజులపాటు భ్రమణం చెందుతుంది. ఆగస్టు 23వ తేదీ లేదా 24వ తేదీన జాబిల్లిపైకి ల్యాండర్ చేరుతుంది. చంద్రయాన్-3 రాకెట్ విజయవంతంగా భూకక్ష్యలోకి చేరింది. 24 రోజుల పాటు భూకక్ష్యలో భ్రమణం చెంది.. ఆ తరువాత చంద్రునివైపు పయనించనుంది. చంద్రుడి దక్షిణ ధృవంలో ఈ చంద్రయాన్-3 ల్యాండ్ అవనుంది. కాగా, చంద్రయాన్ -3 ప్రయోగం సక్సెస్ అవడంతో ఇస్రో శాస్త్రవేత్తలు సెలబ్రేషన్స్ చేసుకుంటున్నారు.

**24 రోజుల పాటు భూమి చుట్టు ప్రదక్షిణ**

చంద్రయాన్ 3 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. మొత్తం మూడు దశలనూ దాటుకుని రాకెట్ కక్ష్యలోకి దూసుకెళ్లింది. ప్రపల్షన్ మాడ్యూల్ రాకెట్ నుంచి విడిపోయినట్టు ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్

మిగతా 2లో...

నిర్మల సీతారామన్‌కు
## పార్టీలో కీలక బాధ్యతలు



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

భారతీయ జనతా పార్టీ(బీజేపీ) 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది. అందులో భాగంగా ఇప్పటికే పలు రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర అధ్యక్షులను మార్పు చేయడమే కాకుండా.. రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ లను మార్చడం.. రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌ఛార్జ్ లను నియమిస్తూ బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న బండి సంజయ్‌ని మార్చి ఆయన స్థానంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇప్పటికే వరకు రాష్ట్ర అధ్యక్షుడిగా

మిగతా 2లో...

వచ్చే ఎన్నికల్లో
## పోటీ చేస్తా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో ఆయనో సీనియర్ రాజకీయ నేత.. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న నేత.. గవర్నర్ గిరి, ఎమ్మెల్సీ పదవులు వస్తాయని ఆశించి భంగపడ్డారు. తాను సన్యాసిని కాదని, ప్రజల కోసం పనిచేసిన వ్యక్తిని ఇంట్లో కూర్చోవాలంటే కాళ్లు ఆగటం లేదని అంటున్నారు. ఇక లాభం లేదు.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కచ్చితంగా పోటీ చేస్తా అంటున్నారు.
ఆయన ఎవరో కాదు.. మాజీ మంత్రి,

మిగతా 2లో...

వేగంగా ఎయిర్ పోర్టు
## విస్తరణ అడుగులు




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మెట్రో రెండో విడత విస్తరణ లో భాగం గా ఇప్పటికే రాయదుర్గం శంషాబాద్ రూట్ లైన్ క్లియర్ అయి శంఖుస్థాపన కూడా జరిగింది. వేగంగా పనులు కూడా చక చక నడుస్తున్నాయి. నిర్మాణం కి సంబందించి బిడ్స్ ప్రాసెసింగ్ కూడా స్టార్ట్ అయింది. మూడేళ్లలో ఈ రూట్ లో మెట్రో పనులు పూర్తి చేసి అందుబాటులోకి రావాలి అని ప్రభుత్వము భావిస్తుంది. మెట్రో బిడ్స్ ప్రాసెసింగ్ లో ముందు అడుగు పడింది. తెలంగాణ సర్కారు కొత్తగా ప్రతిపాదించిన ఎయిర్ పోర్ట్ మెట్రో ప్రాజెక్ట్ కు రెండు కీలక సంస్థలు బిడ్స్ దాఖలు చేశాయి. ఇందులో

మిగతా 2లో...

## నార్త్ లో అతివృష్టి... సౌత్‌లో అనావృష్టి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

భారత ఉత్తరాది రాష్ట్రాలు కుండపోత వర్షాలతో మునిగిపోతుంటే దక్షిణాది రాష్ట్రాలు మాత్రం వానల కోసం ఎదురుచూస్తున్నాయి. గత కొన్ని రోజులుగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, ఢిల్లీ-ఎన్‌సిఆర్ వర్షం విధ్వంసం సృష్టించడమే కాక భారీ ఆస్తి నష్టం, ప్రాణనష్టానికి దారితీసింది. మరోవైపు తమిళనాడు మినహా కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి దక్షిణాది రాష్ట్రాల్లో.. జార్ఖండ్, బీహార్, అస్సాం, త్రిపుర, మిజోరాం, మేఘాలయ వంటి ఈశాన్య

మిగతా 2లో...

తెలంగాణలో
## గృహ లక్ష్మీ పథకం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఆగస్టు నెల నుంచి రాష్ట్రంలో గృహలక్ష్మి పథకం ప్రారంభం కాబోతుంది. సొంతస్థలం ఉండి, ఇంటిని నిర్మించుకునేందుకు ఆసక్తి ఉన్న వాళ్లకు మంచి రోజులు వచ్చాయి. గృహలక్ష్మి పేరిట తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నూతన పథకం వచ్చే నెల(ఆగస్టు) నుంచే మొదలు కాబోతుంది. ఇందుకు సంబం ధించిన

మిగతా 2లో...

# నిర్మల సీతారామన్‌కు పార్టీలో కీలక బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న సోము వీర్రాజును తొలగించి.. ఆయన స్థానంలో మాజీ కేంద్ర మంత్రి పురంధేశ్వరిని నియమించారు. ఇప్పుడు కొత్తగా తమిళనాడు రాష్ట్రంపై బీజేపీ హైకమాండ్ దృష్టిపెట్టినట్టు కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు అన్నామలై గురువారం హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాలలో కీలక బాధ్యతలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు అప్పగించనున్నట్లు ప్రచారం సాగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా జాతీయ స్థాయిలో బీజేపీ అధిష్టానం పార్టీ పరంగా కీలక మార్పులు చేర్పులతో ముందుకెళ్తున్న విషయం తెలిసిందే. పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులుగా సీనియర్లను, కేంద్ర మంత్రులను నియమిస్తూ వస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో తమిళనాట తమ సత్తా చాటే దిశగా బీజేపీ వ్యూహాలకు పదును పెట్టింది. ఇప్పటికే 11 నియోజకవర్గాలను ఎంపిక చేసుకుని పార్టీ పరంగా కార్యక్రమాలను విస్తృతం చేశారు. కానీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అన్నామలై రూపంలో కూటమికి బీటలు వారుతున్నాయనే బెంగ బీజేపీ జాతీయ అధిష్టానంలో ఉన్నట్టు సమాచారం. రాష్ట్రంలో పరోక్షంగా ఒంటరిగా సత్తా చాటేందుకు సిద్ధం లేదా, తమ నేతృత్వంలో కూటమి అన్నట్లు అన్నామలై తీరు ఉంటోంది. దీనిని రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా, ఎన్‌డీఏలో కీలకంగా ఉన్నా అన్నాడీఎంకే తీవ్రంగా పరిగణిస్తోంది. అన్నామలైకు వ్యతిరేకంగా అన్నాడీఎంకే తరచూ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ వస్తోంది. అన్నాడీఎంకే నిర్ణయాలను ఇతర మిత్రులు అనుసరిస్తున్నా, అన్నామలై రూటు సపరేటు అన్నట్లుగా ఉంటోంది. ఇది బీజేపీ జాతీయ అధిష్టానాన్ని ఇరకాటంలో పెట్టి ఉంది. ఇప్పటికే అన్నామలైకు వ్యతిరేకంగా అన్నాడీఎంకే నేతలు జాతీయ అధిష్టానానికి ఫిర్యాదులు సైతం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నికల వేళ అన్నామలై రూపంలో ఎక్కడ కూటమికి బీటలు వారుతాయో అనే బెంగ బీజేపీ పెద్దల్లో ఉన్నట్లు తెలుస్తోంది. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటాలంటే అన్నామలైను తప్పించడం మంచిదా? అన్న యోచనలో బీజేపీ పెద్దలు ఉన్నట్టు సమాచారం. అన్నామలైకు వ్యతిరేకంగా పార్టీలోనే అనేక మంది నేతలు గళం వినిపిస్తుండడాన్ని పెద్దలు పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో అన్నామలై చురుగ్గా పనిచేస్తున్న నేపథ్యంలో ఆయన్ని తప్పించకుండా, ఆయనకుపై పోస్టులో కీలకంగా ఒకరిని నియమించే ప్రయత్నాల్లో ఉన్నట్టు సంకేతాలు వెలువడ్డాయి. ఈ వ్యవహారం గురించి చర్చించేందుకే అన్నామలైకు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఢిల్లీ వెళ్లిన అన్నామలై కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమైనట్లు సంకేతాలు వెలువడ్డాయి. అన్నాడీఎంకేతో సర్దుకు పోయే విధంగా అన్నామలైకు నేతలు ఉపదేశం చేసినట్లు సమాచారం. అలాగే అన్నామలైను తప్పించడమా లేదా..? ఆయన్నే కొనసాగిస్తూ, పైస్థాయిలో మరో పదవిలో కీలక వ్యక్తిని కూర్చోబెట్టే విషయంపై సమాలోచన జరిగినట్లు బీజేపీలో చర్చ సాగుతోంది. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా కర్ణాటకకు చెందిన రవి, కో?ఇన్‌చార్జ్‌గా తెలంగాణకు చెందిన సుధాకర్‌రెడ్డి ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. రాష్ట్ర అధ్యక్షుడితోపాటు మిగిలిన వారందరినీ సమన్వయ పరుస్తూ, పార్టీపరంగా రాష్ట్రంలో ఎన్నికల వ్యవహారాలు పర్యవేక్షించే బాధ్యతలను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం తమిళనాడుకు చెందిన నిర్మల సీతారామన్ చక్కగా తమిళం మాట్లాడటమే కాకుండా, ఇక్కడి పరిస్థితులు, రాజకీయ అంశాలపై పూర్తి అవగాహన, పట్టు కలిగిన వారు కావడం ఇందుకు కలిసివచ్చే అంశం. ఈ నేపథ్యంలో ఎన్నికలు అయ్యే వరకు ఆమెను అధ్యక్ష పదవిలో కూర్చో పెట్టాలా..? లేకపోతే మరైదెనా కీలక బాధ్యతలు అప్పగించాలా..? అనే ఆలోచనలో బీజేపీ అధిష్టానం ఉన్నట్లు చర్చ సాగుతోంది.

# వేగంగా ఎయిర్ పోర్టు విస్తరణ అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే హైదరాబాద్ లో మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ ఎన్ సి సి కూడా బిడ్స్ దాఖలు చేసింది. రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు 31 కిలోమీటర్ల మెట్రో ప్రాజెక్ట్ కు ప్రభుత్వం టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్, సేకరణ , నిర్మాణం (ఈపీసి) పద్ధతి లో ఈ ప్రాజెక్ట్ కోసం టెండర్లు పిలిచారు. ప్రాజెక్ట్ వ్యయం 5 688 కోట్ల రూపాయలుగా నిర్ణయించారు. పోటీలో ఉన్న రెండు సంస్థలు తమకున్న సామర్థ్యాలను వెల్లడిస్తూ భారీ స్థాయిలో వివరాలు సమర్పించామని?వీటిని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వటానికి పది రోజుల వరకు సమయం పట్టవచ్చు అని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ ఏ ఎం ఎల్ ) వెల్లడించింది. రెండు సంస్థలు బ్యాంకు గ్యారంటీ ద్వారా ఒక్కొక్కటి 29 కోట్ల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాయని తెలిపారు. సాంకేతిక నిపుణలతో కూడిన జనరల్ కన్సల్టెంట్స్ సైస్ట్రా టీం అన్ని విషయాలు మదింపు చేసి హెచ్ ఏ ఎం ఎల్ కు నివేదిక ఇస్తే?ఈ సంస్థ ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. సాంకేతికంగా అర్హత సాధించిన కంపెనీల ఆర్థిక బిడ్స్ ఓపెన్ చేసి తుది బిడ్డర్ ను ఎంపిక చేస్తారు. ఎల్ అండ్ టి కు ఇప్పటికే మెట్రో ప్రాజెక్ట్ ల నిర్వహణ , నిర్మాణంలో అనుభవం ఉండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ ఎన్ సి సి తొలిసారి ఈ రేస్ లో నిలిచినట్లు చెపుతున్నారు.

## ఫ్రాన్స్ అత్యున్నత

# పురస్కారం అందుకున్న మోడీ

(మొదటి పేజీ తరువాయి)

లభించింది. ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బోర్నే స్వయంగా విమానశ్రయానికి వచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడే ప్రధాని సైనిక గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ప్రధాని మోదీని 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ ఆనర్' పురస్కారంతో సత్కరించారు. అలాగే మోదీ కోసం ప్యారిస్‌లో ప్రైవేట్ డిన్నర్ ఏర్పాటు చేసిన మేక్రాన్? మోదీకి ఈ అత్యున్నత పురస్కారాన్ని బహుకరించారు. ఫ్రెంచ్ పురస్కారాల్లో లేదా మిలటరీ అవార్డులలో ఇదే అత్యున్నత పురస్కారం. అయితే ఇలాంటి పురస్కారం భారత ప్రధానికి దక్కడం ఇదే తొలిసారి కావడం విశేషం.

గురువారం రాత్రి ప్రధాని మోదీ.. ఫ్రాన్స్‌లో స్థిరపడిన ప్రవాస భారతీయలతో భేటీ అయ్యారు. చంద్రయాన్ 3 ప్రయోగంతో పాటు అనేక విషయాలను వారితో ప్రధాని చర్చించారు. చంద్రయాన్ 3 ప్రయోగానికి కౌంటింగ్ మొదలైందని.. శ్రీహరి కోట నుంచి రాకెట్ ప్రయోగించబోతున్నట్లు తెలిపారు. భారతదేశ అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఇది మైలురాయిగా నిలిస్తుందని చెప్పారు. అలాగే వచ్చే 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యం దిశగా భారత్ పరుగులు తీస్తోందని అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వివిధ దేశాల్లో స్థిరపడిపోయిన భారతీయులకు అన్ని సదుపాయలు, భద్రత కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఉక్రెయిన్, అఫ్ఘానిస్తాన్, సుడాన్ లాంటి దేశాల్లో నివసించే భారతీయులకు రక్షణ కోసం ఎప్పటికీ ముందుంటామని హామి ఇచ్చారు. ఫ్రాన్స్‌లో యూపీఐని వినియోగించేందుకు ఆ దేశ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. భారత టూరిస్టులు యూపీఐ చెల్లింపుల ద్వారా స్వదేశ కరెన్సీలో చెల్లించవచ్చని అన్నారు. మరో విషయం ఏంటంటే ఫ్రాన్స్‌లో చదువుకునే భారతీయులకు కూడా ప్రధాని తీపి కబురు చెప్పారు. అక్కడ మాస్టర్స్ చేస్తున్న ఇండియన్ స్టూడెంట్స్‌కు 5 ఏళ్ల లాంగ్ టర్మ్ పోస్ట్ స్టడీ వీసా ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అలాగే మార్సెయిల్‌లో కొత్తగా కాన్సులేట్ ప్రారంభించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. తమిళ తత్వవేత్త అయిన తిరువళ్లువార్ విగ్రహాన్ని సైతం ఆ దేశంలో ప్రతిష్టిస్తామని? కొన్ని వారాల వ్యవధిలోని పనులన్ని పూర్తి అవుతాయని తెలిపారు. ఇదిలా ఉండగా శుక్రవారం ప్రధాని మోదీ ఫ్రాన్స్ నేషనల్ డే ఉత్సవాల్లో పాల్గొననున్నారు.

# జయహో ఇస్రో

(మొదటి పేజీ తరువాయి)

3 ఉపగ్రహం చంద్రుడి వైపుగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. చంద్రయాన్ 3 ని ఎల్వీఎం 3 రాకెట్ ద్వారా భూ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టామని తెలిపారు. 24 రోజుల పాటు ఇది భూమి చుట్టూ ప్రదక్షిణలు చేయనుంది.. ఇక్కడ సాఫ్ట్‌ల్యాండింగ్ అయితే...ఈ ప్రయోగం పూర్తి స్థాయిలో విజయవంతం అయినట్టు లెక్క.ఈ ప్రయోగంపై స్పేస్ మినిస్టర్ డాక్టర్ జితేంద్ర సింగ్ స్పందించారు. ఈ చరిత్రలో భాగమవుతున్నందుకు ఎంతో గర్వంగా ఉందని వెల్లడించారు. ఇండియా మొత్తం గర్వపడేలా చేసినందుకు ఇస్రోకి అభినందనలు తెలిపారు. కౌంట్‌డౌన్ పూర్తైన వెంటనే రాకెట్ నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది. మొత్తం మూడు దశల్లో ఒక్కో దశను సక్సెస్‌ఫుల్‌గా దాటుకుంటూ వెళ్లింది రాకెట్. ఆ తరవాత ప్రపల్షన్ మాడ్యూల్ విడిపోయి విజయవంతంగా చంద్రయాన్ 3 కక్ష్యలోకి చేరుకుంది. మూడో దశ పూర్తైన వెంటనే ఇస్రో శాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఒకరికొకరు అభినందనలు చెబుతూ సంబరాలు చేసుకున్నారు. 3.5లక్షల కిలోమీటర్ల మేర ప్రయాణించిన తరవాత చంద్రయాన్ 3 చంద్రుడి కక్ష్యలోకి చేరుకుంటుంది

**శాస్త్రవేత్తల నిబద్ధతకు ఈ ప్రయోగమే నిదర్శనం**

చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం అయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇస్రోకి అభినందనలు తెలిపారు. భారత దేశ అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైందని ప్రశంసించారు. చంద్రయాన్ 3 ప్రతి భారతీయుడి కలల్ని, ఆకాంక్షల్ని మోసుకెళ్లిందని అన్నారు. ఇది మన శాస్త్రవేత్తల పట్టుదలకి, నిబద్ధతకి నిదర్శనం అని కొనియాడారు. "భారత దేశ అంతరిక్ష చరిత్రలో చంద్రయాన్ 3 కొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశంలోని ప్రతి పౌరుడి ఆకాంక్షల్ని, కలల్ని ఇది నింగిలోకి మోసుకెళ్లింది. మన శాస్త్రవేత్తల నిబద్ధతకు ఈ ప్రయోగమే నిదర్శనం. వాళ్ల ఆత్మవిశ్వాసానికి, పట్టుదలకి సెల్యూట్"

– ప్రధాని నరేంద్ర మోదీ

**స్లింగ్ షాట్‌తో ప్రయోగం**

మీకు వడిసెల తెలుసు కదా పొలాల్లో ప్రత్యేకించి కంకులు ఉండే మొక్కజొన్న లాంటి పొలాల్లో పిట్టలు వాలితే రైతులు వడిశెల చిన్న రాయిపెట్టి చేత్తో గిరగిరా తిప్పి విసురుతూ ఉంటారు. పిట్టలు రాయి శబ్దానికి ఎగిరి పారిపోతుంటాయి. జస్ట్ వాటిని తరిమేసేందుకు రైతులు ఈ టెక్నిక్ వాడుతూ ఉంటారు. దీన్ని ఇంగ్లీషులో స్లింగ్ షాట్ అంటారు. ఇప్పుడు ఇస్రో చంద్రుడి మీద ప్రయోగాలు చేస్తున్న చంద్రయాన్ మిషన్ కోసం ఈ స్లింగ్ షాట్ టెక్నాలజీనే వాడుతోంది. అంటే రాకెట్ ప్రయోగం జరిగిన వెంటనే చంద్రుడే లక్ష్యంగా దూసుకెళ్లటం కాకుండా ఇదిగో ఇలా భూమి చుట్టూ తిప్పి తిప్పి తిప్పి భూమి కక్ష్య దాని గురుత్వాకర్షణ శక్తి నుంచి ఒక్కసారిగా బయటకు వచ్చేసి చంద్రుడి కక్ష్యలోకి అమాంతం వెళ్లటం అన్నమాట. మళ్లీ చంద్రుడు కక్ష్య చుట్టూ ఇలానే తిరుగుతూ చంద్రుడి ఉపరితలానికి దగ్గరగా వెళ్లటం. ఇలా చేయటం ద్వారా చాలా ఇంధనం ఆదా అవుతుంది. మామూలుగా వడిశెల లో రాయి పెట్టి కొట్టిన దానికంటే గిరగిరా తిప్పి విసిరితేనే రాయి ఎక్కువ దూరం వెళ్తుంది. ఇదే సిద్ధాంతాన్ని అచ్చంగా అమలు చేస్తున్న ఇస్రో చంద్రుడిపై ప్రయోగాలకు పెద్దగా ఖర్చు పెట్టడం లేదు. ప్రయోగం కొంచెం లేట్ అవుతుంది. బట్ పర్లేదు. ఇదే మెరుగైన పద్ధతని ఇస్రో భావిస్తోంది. అందుకే చంద్రయాన్ 3 ప్రయోగం ఈరోజు జరిగితే చంద్రుడి మీద ల్యాండర్ దిగటానికి వచ్చే నెల 24, 25 వరకూ వేచి చూడాలి. ఇలా చేయటం ద్వారా ఖర్చు బాగా తగ్గించుకుంటున్న ఇస్రో చంద్రయాన్ 3 కోసం 615 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తూ నాసా కూడా ఆశ్చర్యపోయేలా చేస్తోంది.

# వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు. అవును, తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరుగాంచిన మోత్కుపల్లి.. కొంతకాలంగా సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన మరోసారిపై బయటకు వచ్చారు. రావడం రావటంతోనే హాట్ కామెంట్స్ చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను ఖచ్చితంగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తానంటూ ప్రకటించేశారు. పోటీలో ఉండకపోవడానికి తానేమీ సన్యాసిని కాదని అన్నారు. అంతేకాదండోయ్.. ప్రజల కోసం పనిచేసిన వ్యక్తిని ఇంట్లో కూర్చోవాలంటే కాళ్లు ఆగటం లేదంటూ తన పొలిటికల్ ఉత్సుకతను వెలిబుచ్చారు. రెండు రోజుల క్రితం తన పుట్టిన రోజు సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడి నుంచైనా ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధమని ప్రకటించిన మోత్కుపల్లి.. తాజాగా మరోసారి ఆ వ్యాఖ్యలే చేశారు. యాదాద్రి జిల్లా ఆలేరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పదవి బాధ్యతల ప్రమాణ స్వీకారం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మోత్కుపల్లి నర్సింహులు.. తాను ఎక్కడి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనేది సీఎం కేసీఆర్ నిర్ణయిస్తారని చెప్పారు. ఆలేరు నియోజకవర్గం నుండి తాను 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, గతంలో ఏ పార్టీ టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా గెలిచానని మోత్కుపల్లి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని.. ఆలేరు ప్రజలకు ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఆలేరు నుంచి కేసీఆర్ ఎవరికి అవకాశం ఇచ్చినా బీఆర్ఎస్ గెలుస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీ నేత సుహాసినీ రెడ్డి అందోళన

ఇచ్చోడ – ప్రభాత సూర్యుడు

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. వసతిగృహంలో కనీస మౌలికవసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ముందు జాతీయ రహదారిపై బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి బైఠాయించారు. సుహాసిని రెడ్డి, బీజేపీ కార్యకర్తలను అదుపులో తీసుకునే క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. వసతిగృహంలో విద్యార్థినులకు కనీసం స్నానం చేయటానికి నీరు లేదని, సరైన మరుగుదొడ్లు లేక ఆరు బయట విద్యార్థినులు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఉందని సుహాసిని రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థినుల తల్లితండ్రులు కోరడంతో రెసిడెన్షియల్ వసతిగృహాన్ని సుహాసిని రెడ్డి సందర్శించిన క్రమంలో దారుణమైన పరిస్థితితులను ఎదుర్కుంటున్నామని సుహాసిని రెడ్డి దృష్టికి విద్యార్థినులు తీసుకవచ్చారు.

# తెలంగాణలో గృహలక్ష్మి పథకం

(మొదటి పేజీ తరువాయి)

మార్గదర్శకాలను కూడా ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసింది. దశల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేయబోతుంది. గృహలక్ష్మి పథకం అమలుకు సంబంధించిన కార్యాచారణ విధానాల గురించి కూడా పూర్తిగా తెలియాల్సి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి ఆ పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏటా 4 లక్షల మందిని ఎంపిక చేసి సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకనేందుకు ముందుకు వచ్చే వారికి రూ.3 లక్షలు ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి నియోజక వర్గం నుంచి 3 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ఎంపిక అయిన లబ్ధిదారులకు 3 దశల్లో వారికి వచ్చే నిధులను విడుదల చేయాలని అనుకుంటోంది. గృహలక్ష్మి పథకం అమలుకు సంబంధించిన కార్యాచరణ విధానాలను రూపొందించాలని తెలంగాణ సర్కారు ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు సిద్ధమయ్యారు. పనులను కూడా ప్రారంభించారు. ఏ సర్కారు పథకంలో అయినా లబ్ధి పొందని వారికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల్లో ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీ మైనార్టీలకు 50 శాతం ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. మిగిలిన 20 శాతాన్ని ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇవ్వనుంది. కార్యాచరణ విధానాల రూపకల్పనలో మున్సిపల్, పంచాయతీ రాజ్, రహదారులు – భవనాల శాఖ ఉన్నతాధికారులను భాగస్వాములను చేయనుంది. ఈ ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అనుకుంటున్నారు. వచ్చే నెల చివరి వారం నుంచి లబ్ధిదారుల దరఖాస్తులను ఆహ్వానించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరుకు మంత్రి స్థాయిలో చర్చలు జరిపి.. ముసాయిదా విధానాలను సీఎం కేసీఆర్ కు ఉన్నతాధికారులకు అందజేస్తారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేశాక తుది ఉత్తర్వులు వెలువడుతాయని సమాచారం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి 3 వేలమ మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేయనున్నందున.. మిగిలిన దరఖాస్తుదారులకు ప్రాధాన్య కమంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యం ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. దరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువును కూడా ముఖ్యమంత్రిలో భేటీ అయ్యాక ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నార్త్ లో అతివృష్టి.. సౌత్‌లో అనావృష్టి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల్లో ఇప్పటికీ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని జాతీయ మీడియా పేర్కొంది. అయితే తొలకరి జల్లులు కురవాల్సిన సమయం ఆసన్నమైనప్పటికీ తెలుగు రాష్ట్రాలపై వరుణుడు కరుణించడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు రోజులుగా అడపాదడపా ఒక మోస్తరు వర్షాలు పడుతున్నా.. తెలంగాణ జిల్లాలను వర్షాలు మరిచిపోయాయేమో అన్నట్లుగా ఇటువైపు వాన జల్లుల ఆచూకీ కూడా లేదు. మొత్తం 33 జిల్లాలకు 22 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదవుతుండగా.. కృష్ణ, గోదావరి బేసిన్‌లకు ఒక్క చుక్క నీరు కూడా చేరలేదు. ప్రాణహిత మినహా , ఈ 2 ప్రధాన నదుల పరీవాహకాల్లో ప్రవహించే 53 పెద్ద, చిన్న ఉపనదులు అన్నీ దాదాపు ఎండిపోయాయి. మరోవైపు లోటు వర్షపాతం ఈ ఏడాది ఖరీఫ్(వనకాలం)పై నీడను కమ్మేసేలా చేసింది. జూన్ 1 నుంచి జూలై 12 వరకు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 22 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఫలితంగా ఎక్కువగా దెబ్బతిన్న జిల్లాల్లో ఖమ్మం (-50.7 %), జగిత్యాల్ (-42.7 %), వరంగల్ (-39.2), నిజామాబాద్(-38.4 %) ఉన్నాయి. గతేడాది తెలంగాణలో 395.6మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా.. ఈ ఏడాది జూన్ 1 నుంచి జూలై 11 వరకు 150.4 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదయింది. మరోవైపు జూరాల, శ్రీశైలం, నిజాం సాగర్‌లలోకి సున్నా.. నాగార్జున సాగర్‌లోకి 4,185 క్యూసెక్కులు, ఎస్ఆర్ఎస్‌పికి 4981 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోలు మాత్రమే రావడంతో వానకాలం పంటల భవితవ్యంపై అనిశ్చితి ఏర్పడింది. కృష్ణా బేసిన్‌లోని ఆల్మట్టి డ్యామ్‌కు ఇప్పుడిప్పుడే ఇన్‌ఫ్లోలు చేరడంపై ఆశాజనకంగా కనిపిస్తోంది. కనీసం ఆగస్టు మొదటి వారంలోగా అయినా మంచి వర్షాలు కురిస్తే, రైతులు ఆలస్యంగానైనా నాటుసాగు చేసేందుకు ఆశలు పెట్టుకోవచ్చు. శ్రీశైలంలో ఇప్పటికి లైవ్ స్టోరేజీ 33.72 టీఎంసీలు(గతేడాది 44 టీఎంసీలు), నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో 147 టీఎంసీలు(గతేడాది 165 టీఎంసీలు) ఉన్నాయికాగా, రోజులు గడుస్తున్నా ఆశించిన రీతిలో వర్షాలు లేకపోవడంతో.. రాష్ట్రంలో ఇప్పటివరకు 1,24,28,723 ఎకరాలకుగానూ 42,76,263 ఎకరాల్లోనే సాగు చేసేందుకు విత్తనాలు నాటినట్లు అధికారులు తెలిపారు. వీటిలో 31,88,200 ఎకరాల్లో పత్తి, దాదాపు 3 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగుకు సిద్ధం ఉంది.

## సంపాదకీయం

## లా కమిషన్ నిర్ణయంపై ఉత్కంఠ

18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తికి సెక్స్‌కు అనుమతించే హక్కు ఉందా?ముఖ్యంగా భారతదేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న యువతను మేజర్లుగా పరిగణించరు.భారతదేశంలో 1875 భారత మెజారిటీ చట్టం ప్రకారం 18 ఏళ్ల యువకులను మేజర్లుగా పరిగణిస్తారు. దీనితో పాటు వారికి అనేక హక్కులు ఇచ్చారు.రాజ్యాంగంలోని 61వ సవరణలో 18 ఏళ్లు నిండిన యువతకు డ్రైవింగ్ లైసెన్స్ పొందడం, ఓటు హక్కు లాంటివి కల్పించారు.అదే సమయంలో బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం భారతదేశంలో వివాహానికి అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు తప్పనిసరి.అయితే, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా వివాహ వయస్సును పెంచే ఆలోచనలో ఉంది. మరోవైపు సెక్స్ సమ్మతి వయస్సును 18 ఏళ్ల నుంచి తగ్గించాలన్న చర్చ కూడా జోరుగా సాగుతోంది.దీనిపై మధ్యప్రదేశ్, కర్ణాటక హైకోర్టులు తమ వైఖరిని వెల్లడించాయి. అంగీకారంతో కూడిన ప్రేమ సంబంధాలను పోక్సో చట్టం పరిధిలోకి తీసుకురావడంపై భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఆందోళన వ్యక్తంచేశారు.సమ్మతి వయస్సు'పై అభిప్రాయాలు తెలియజేయాలని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖను 'లా కమిషన్' కోరింది.అయితే 'సమ్మతి వయస్సు' తగ్గిస్తే అది పోక్సో చట్టం, మైనర్లకు సంబంధించిన ఇతర చట్టాలను ప్రభావితం చేస్తుందనే అనుమానాలు తలెత్తుతున్నాయి.లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించేందుకు 2012లో పోక్సో చట్టం తీసుకొచ్చారు. ఇందులో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తిని 'మైనర్లు'గా నిర్వచించారు.18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తితో (ఏకాభిప్రాయంతోనైనా) సంబంధం పెట్టుకుంటే, అది నేరం కిందకు వస్తుంది. ఇద్దరూ మైనర్లే అయినప్పటికీ, అదే నిబంధన వర్తిస్తుంది. మహిళల సమ్మతి వయస్సును 16 ఏళ్లకు తగ్గించాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఇటీవల కేంద్రానికి సూచించింది.వాస్తవానికి 2020లో ఓ మైనర్ బాలికపై పదేపదే అత్యాచారం చేసి, ఆమెను గర్భవతిని చేసిన కేసు కోర్టు ముందుకు వచ్చింది. ఈ కేసులో నిందితుడిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పిటిషన్ దాఖలైంది.ఈ సందర్భంగా న్యాయమూర్తి "14 ఏళ్ల బాలుడు లేదా బాలికకు సోషల్ మీడియాపై అవగాహన ఉంటుంది. ఇంటర్‌నెట్ సౌకర్యం కూడా వారికి సులువుగా అందుబాటులో ఉండటంతో పిల్లలు చిన్న వయసులోనే అన్నీ తెలుసుకుంటున్నారు" అని వ్యాఖ్యానించారు.యుక్తవయస్సు కారణంగా అబ్బాయిలు, అమ్మాయిలు ఒకరి పట్ల ఒకరు ఆకర్షితులవుతున్నారని, ఫలితంగా వారు అంగీకారంతో శారీరక సంబంధాలు ఏర్పరుచుకుంటారని కోర్టు అభిప్రాయపడింది."ఎవరికీ అన్యాయం జరగకుండా ఉండేందుకు సెక్స్‌కు సమ్మతి తెలిపే యువతి వయస్సును 18 నుంచి 16 సంవత్సరాలకు తగ్గించాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నా" అని జస్టిస్ కుమార్ అగర్వాల్ తెలిపారు.వయసులోని బాలబాలికల శారీరక, మానసిక వికాసాన్ని పరిశీలిస్తే.. అలాంటి వ్యక్తి తన స్పృహతో తన మేలు కోసం నిర్ణయం తీసుకోవచ్చని అర్థమవుతోంది" అని కోర్టు పేర్కొంది. సాధారణంగా టీనేజ్ అబ్బాయిలు, అమ్మాయిలు స్నేహాన్ని పెంపొందించుకుంటారు. వారు ఆకర్షణ, శారీరక సంబంధాన్ని పెంచుకుంటారు. మరోవైపు ఏకాభిప్రాయ సంబంధాలలో వయస్సు ప్రమాణాలను పునఃపరిశీలించాలని లా కమిషన్‌కు కర్ణాటక హైకోర్టు గత ఏడాది సూచించింది'16 ఏళ్లు పైబడిన మైనర్ బాలికలు అబ్బాయిలతో ప్రేమ'కు సంబంధించిన అనేక క్రిమినల్ కేసులు కోర్టు ముందుకు వస్తున్నాయని ఆ రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ గుర్తుచేసింది.

ఈ సందర్భాలలో సదరు అమ్మాయిలతో రిలేషన్ పెట్టుకున్న అబ్బాయిలలో మైనర్లు లేదా కొద్దిరోజుల కిందటే మేజర్లుగా మారిన వారున్నారు.పోక్సో చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు వ్యక్తుల మధ్య జరిగే అన్ని రకాల లైంగిక చర్యలు (మైనర్ల మధ్య సమ్మతి ఉన్నప్పటికీ) నేరంగా పరిగణిస్తారని మీకు తెలుసు. ఈ వ్యక్తుల మధ్య సమ్మతి చెల్లుబాటు కాదని చట్టం చెబుతోంది" అని జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారుఅటువంటి కేసుల్లో న్యాయమూర్తులకు క్లిష్టమైన ప్రశ్నలు ఎదురవడాన్ని చూశాను. ఈ అంశంపై మరింత ఆందోళన వ్యక్తమవుతోంది. కౌమారదశలో ఉన్నవారిపై ఆరోగ్య నిపుణులు చేసిన పరిశోధనలను దృష్టిలో ఉంచుకుని శాసన వ్యవస్థ ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి" అని సూచించారు సీజేఐ.ఈ నేపథ్యంలో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి లా కమిషన్ అభిప్రాయాలు కోరింది. అయితే'సమ్మతి వయస్సు' తగ్గింపుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమ్మతి వయస్సును తగ్గించాలని ఒక పక్క చెబుతుంటే, దాని వల్ల తలెత్తే సమస్యల జాబితా ఎక్కువే ఉంది.ఈ నేపథ్యంలో సమ్మతి వయస్సును తగ్గించాలని హైకోర్టు న్యాయవాది సోనాలి కద్వాసరా అభిప్రాయపడ్డారు.అంగీకరించకపోయినా, మీకు అసౌకర్యంగా ఉన్నా 18 ఏళ్ల కన్నా తక్కువ వయస్సు ఉన్న అబ్బాయిలు, అమ్మాయిలు సెక్స్ చేసుకుంటున్నారన్నది నిజం. దీనికి సంబంధించిన అధికారిక సమాచారం నా దగ్గర లేనప్పటికీ ఇది వాస్తవం. అలాంటి కేసులు చట్టం ముందుకి వచ్చినప్పుడు, కుటుంబాలు గౌరవం పేరుతో అబ్బాయిలపై పోక్సో కేసులు పెట్టడం జరుగుతోంది" అని సోనాలి చెప్పారు.కొన్ని సందర్భాల్లో కుటుంబాలు వివాహానికి అంగీకరిస్తున్నాయి. అయితే చట్టం ప్రకారం శిక్ష మాత్రం మారదు."సమ్మతి వయస్సును 16 సంవత్సరాలకు తగ్గిస్తే, నేను దానిని అంగీకరిస్తా.

ఎందుకంటే పోక్సో చట్టానికి ముందు 15 ఏళ్లు నిండిన తర్వాత వివాహం చేసుకుంటే శిక్ష ఉండకపోయేది. కానీ ఖూఅూా చట్టం తీసుకొచ్చిన తర్వాత ఈ నిబంధన రద్దు చేశారు. అటువంటి పరిస్థితిలో నేను కర్ణాటక హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా" అని అన్నారు సోనాలి.ఒక అబ్బాయి, అమ్మాయి శారీరక సంబంధం పెట్టుకుంటే, ఆపై పెళ్లి ఆలోచనను కొనసాగించి, పెళ్లి చేసుకున్న తర్వాత విడిపోతే, అప్పుడు ఏం చేయాలి?"ఈ వయస్సులోని యువతలో హార్మోన్ల మార్పులు ఉన్నాయనేది అంగీకరించాల్సిన విషయమే. దీని కారణంగా అమ్మాయిలు గర్భవతి అయినప్పుడు శారీరక ప్రభావాలు, ఆ తర్వాత వచ్చే సమస్యలు మానసికంగా ప్రభావం చూపుతాయి. ఒకవేళ బిడ్డను కంటే చట్టవిరుద్ధంగా పిలుస్తారు. అది సామాజికంగా ప్రభావాన్ని చూపుతుంది" అని సత్యం సింగ్ అన్నారు.భారతదేశంలో ఈ వయస్సు 18. ప్రపంచంలోని ఇతర దేశాలలో ఇది 13 నుంచి 18 సంవత్సరాలుగా ఉంది. చాలా దేశాలలో ఇది 16 సంవత్సరాలు. ఇటీవల జపాన్ ఈ వయస్సును 13 నుంచి 16 ఏళ్లకు పెంచింది. జర్మనీ, చైనాలలో సమ్మతి వయస్సు 14 సంవత్సరాలు.సౌదీ అరేబియా, యెమెన్, ఇరాన్, పాకిస్తాన్‌లలో వివాహేతర సెక్స్ (అంగీకారం ప్రకారమే అయినప్పటికీ) చట్టవిరుద్ధం. కఠినమైన శిక్ష విధించే నిబంధనలు కూడా ఉన్నాయి.

## బీజేపీ నేత తిరుపతి రెడ్డి అదృశ్యం

**జనగామ – ప్రభాత సూర్యుడు :**

బీజేపీ నాయకుడు తిరుపతి రెడ్డి అదృశ్యం కావడం కలకలం రేపింది. భూ వివాదంతో అల్వాల్ లో కొందరు కిడ్నాప్ చేశారని తిరుపతి రెడ్డి భార్య సుజాత పోలీసులకు ఫిర్యాదు చేసింది.తన భూమిని అక్రమంగా కబ్జా చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫేక్ డాక్యు మెంట్ తో రిజిస్ట్రేషన్ చేసుకున్న కొంతమంది తప్పుడు రిజిస్ట్రేషన్లపై తిరుపతి రెడ్డి కోర్టులో కేసులు వేసారని సమాచారం.

# అద్వితీయమైన సేవకు "శౌర్య పతకం"

భగవంతుడు ఎలా ఉంటారో మనం చూడలేము, ఆపదలో మనకు సహాయం చేస్తారో లేదో తెలియదు కానీ, ఆపదలో మనకు సహాయం చేసే వారు భగవంతుని తో సమానం అనేది నిజం.

ప్రజలకు సహాయం చేయాలనుకునే వారికి డబ్బు అవసరం లేదు. మనసుంటే చాలు. మనసుంటే మార్గాలెన్నో అన్నట్లుగా సాటి మనిషికి సాయం చేయాలనే మానవత్వం, తపన ఉంటే ఎలాగైనా చేయగలడు. సాటి మనిషికి సహాయం చేయలేని మనిషి జీవితం వ్యర్థం అనే విషయం అందరికి తెలిసిందే. అయినా సాటిమనిషికి సహాయం చేయలేని స్వార్థపరులెందరో. సాటి మనిషి చనిపోయే స్థితిలో ఉన్నా సహాయం చేయాలనే చలనం లేని వారెందరో.

అత్యవసర పరిస్థితుల్లో, సాధారణంగా నగరాల్లో రద్దీగా ఉండే ప్రాంతాల్లో అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం ద్వారా రోగి ప్రాణాలను రక్షించడం మనందరి కర్తవ్యం. కొన్ని సందర్భాల్లో అంబులెన్సుకు దారి ఇవ్వాలనే అవగాహన లేని వారి కారణంగా ఎంతో మంది మరణిస్తున్నారనే విషయం మనందరికీ తెలిసిందే. కొన్నిసార్లు ట్రాఫిక్ జామ్ అయినప్పుడు అంబులెన్స్ వాహనాలకు దారి ఇవ్వడం చాలా కష్టమైన పని. అలాంటి సందర్భాలలో ట్రాఫిక్ పోలీసులు మరియు మానవత్వం ఉన్నవారు ధైర్యసాహసాలతో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మార్గనిర్దేశం చేసే స్ఫూర్తిదాయకమైన ప్రాణదాతలు ఎందరో ఉన్నారు. అలాంటి స్ఫూర్తిదాయకమైన 12 ఏళ్ల బాలుడు వెంకటేష్ అనే ధైర్య సాహస వీరుడి కథ.

వెంకటేష్ కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా హిరేరాయనకుంపి గ్రామానికి చెందినవాడు. హిరేరాయనకుంపేలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నారు. వెంకటేష్‌కి స్నేహితులతో సరదాగా గడపడం అంటే చాలా ఇష్టం. వెంకటేష్ తన స్నేహితులతో కలిసి తరచూ హిరేరాయనకుంపి లోని వాగు పరిసర ప్రాంతాల్లో ఆడుకునేవాడు. అలా స్నేహితులతో కాలక్షేపం చేస్తూనే తల్లిదండ్రులకు సహాయపడుతుండేవాడు. ఆగస్టు 2019లో, వరదల కారణంగా వాగు పరిసర ప్రాంతాలు నీట మునిగి, నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న వంతెన నీట మునిగింది. యాద్గిర్ జిల్లా వడగెర తాలూకాలోని మాచనూర్ గ్రామానికి అంబులెన్స్ డ్రైవర్ ఆరుగురు పిల్లలతో పాటు మహిళ మృతదేహాన్ని తీసుకెళ్తున్నాడు. బ్రిడ్జి పై నుండి ప్రవహిస్తున్న నీరు కారణంగా అంబులెన్స్ మునిగిపోయిన వంతెన వద్ద ఆగిపోయింది.డ్రైవర్ సహాయం కోసం సమీపంలో ఆడుకుంటున్న పిల్లల గుంపు ను పిలిపించి, వంతెనపై మార్గం సరైనదని తెలుసుకొని అంబులెన్స్‌కు మార్గం చూపించమని అడిగాడు. అప్పుడు అక్కడున్న పిల్లలు ఎవరు ఆ సాహసం చేయమని చెప్పారు. వెంటనే వెంకటేష్ నేను దారి చూపిస్తాను అంటూ ధైర్యంగా




ముందుకు వచ్చాడు. వెంకటేష్ స్నేహితులు అతడ్ని హెచ్చరించినా వినకుండా, డ్రైవర్‌ని అనుసరించమని కోరాడు. అంతటా పారుతున్న నీరు కారణంగా దారి కనిపించని పరిస్థితి, వెంకటేష్ బ్రిడ్జి పై తరుచుగా ఆడుకునే వాడు కావడం వల్ల బ్రిడ్జిపై దారి సులభంగా కనిపెట్టగలను అనే నమ్మకంతో ఆ డ్రైవర్ కి సూచనలిస్తూ మెడ లోతు ప్రవహిస్తున్న నీటిలో ముందుకు అడుగులేస్తూ సాహసోపేతమైన ధైర్యంతో అంబులెన్స్ కి మార్గనిర్దేశం చేయగలిగాడు. దారి చూపిన సాహస వీరుడికి డ్రైవర్ కృతజ్ఞతాభావం తెలిపారు.

అంతేకాకుండా వెంకటేష్ 10 ఏళ్ల వయసులో నది ప్రవాహం లో పడిపోయిన మహిళను రక్షించి ప్రాణాలు కాపాడాడు. అతి చిన్న వయసులోనే సాహసోపేతమైన విన్యాసాలు చేసినవారిని చూస్తుంటాము కానీ ప్రాణాలకు తెగించి ప్రాణాలను రక్షించే వారిని చూడటం అరుదు.

**అతని ధైర్య సాహసాలకు "జాతీయ శౌర్య పురస్కారం":**

వరదలున్న ప్రాంతంలో అంబులెన్స్‌కి మార్గనిర్దేశం చేయడం అంటే మామూలు విషయం కాదు అనే విషయం మనందరికీ తెలిసిందే. అంబులెన్స్ సజావుగా వెళ్లేందుకు తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి అంబులెన్స్ కి దారి ఇవ్వడం నిజంగా వెంకటేష్ ని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంబులెన్స్‌కు మార్గనిర్దేశం చేస్తున్న వీడియో వైరల్‌గా మారడంతో పాటు బాలుడి ధైర్యసాహసాలు జాతీయ వార్తగా మారడమే కాకుండా, ప్రశంసలు వెల్లువెత్తాయి.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా పిల్లలకు కేంద్ర ప్రభుత్వం సాహస పురస్కారాలను అందజేస్తోంది. సహాయం, సాహసం చేయడానికి వయసుతో సంబంధం లేదని నిరూపించిన వెంకటేష్ ని గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అతని ధైర్య సాహసాలకు గుర్తింపుగా 26 జనవరి 2020 , న్యూ ఢిల్లీలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ చైల్డ్ వెల్ఫేర్ ద్వారా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గారి చేతులమీదుగా జాతీయ శౌర్య పురస్కారాన్ని అందజేశారు. బాలలకు ప్రదానం చేసిన సాహస పురస్కారాల అవార్డులు వారికి ప్రత్యేక గుర్తింపును తేవడమే కాకుండా వారి నైపుణ్యాన్ని వెలికితీస్తుంది. వారు సమాజంలో ఎందరికో ఆదర్శంగా నిలుస్తారు.

**విద్యార్థుల్లో మానవీయ విలువలు పెరిగేలా ప్రోత్సహించాలి.**

పిల్లలలో ప్రతి ఒక్కరికి సృజనాత్మకత ఉంటుంది. వారికి సరైన ప్రోత్సాహం లభిస్తే సృజనాత్మకత మరింత పెరిగి అవధులు లేని ఆవిష్కరణలు చేస్తారు. పిల్లల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల శిక్షణ అవసరం. ప్రస్తుతం విద్యార్థి తన పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు పాఠ్యపుస్తకంలోని పాఠాలకే పరిమితమై, సమాజంలో జరుగుతున్న పరిస్థితులపై అవగాహన ఉండటం లేదు. పాఠశాల స్థాయిలో, ఉపాధ్యాయులు విద్యార్థులకు సమాజంలో మానవతా విలువలపై సరైన అవగాహన కల్పించి, ఇతరులకు సహాయపడే కార్యక్రమాలను నిర్వహించాలి. అప్పుడే విద్యార్థుల్లో మానవీయ విలువలు పెరిగి నవ సమాజ నిర్మాణానికి పునాదులు పడతాయి. పిల్లలు వారికి తెలియకుండానే కొన్ని చెడు అలవాట్లకు గురవుతుంటారు అలా జరగకుండా వారిపై తల్లిదండ్రులు, గురువుల పర్యవేక్షణ తప్పనిసరి. తల్లిదండ్రులు పిల్లలలో ధైర్యాన్నిచ్చే సినిమాలకే ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. కుటుంబ సమస్యలపై కాకుండా సమాజంలోని సమస్యలపై అవగాహన కల్పిస్తే పిల్లలలో సృజనాత్మకత పెరిగే అవకాశం ఉంటుంది. పిల్లలకు వెంకటేష్ లాంటి ధైర్య సాహస వీరుడి వంటి స్టోరీస్ తెలియజేయడం ద్వారా వారిలో కొంతైనా మార్పు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రతి విద్యార్థి ధైర్యసాహసాలు చేయడానికి వెనకడుగు వేయకుండా ముందుకు సాగేలా తల్లిదండ్రులు, గురువులు ప్రోత్సహించాలి.



**– వ్యాసకర్త**
**కోట దామోదర్**
**మొబైల్ :**
**9391480475**

# వర్షాభావ పరిస్థితులకు తగ్గట్టు వ్యవసాయం

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ సర్కారు ప్రత్యామ్నాయ పంటల దిశగా అత్యవసర ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులను ఆదేశించింది. ఈ నెలాఖరు వరకు వర్షపాతాన్ని పరిశీలించి.. సదరు ప్రణాళిక అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించింది. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ లో తీవ్ర వర్షాభావ పరిస్థితులే నెలకొనగా.. జులైలోనూ ఇప్పటి వరకు పెద్దగా మార్పులేదు. అక్కడక్కడా చిరు జల్లులు, ఓ మోస్తరు వర్షాలు కురిసినప్పటికీ.. పెద్దగా మార్పులేదు. అక్కడక్కడా చిరు జల్లులు, ఓ మోస్తరు వర్షాలు మినహా భారీ వర్షాలు, అతిభారీ వర్షాల జాడ లేదు. దాదుపు 23 జిల్లాల్లో 20 నుంచి 51 శాతం వరకూ లోటు వర్షపాతం నమోదైంది. మిగిలిన జిల్లాల్లోనూ పలు మండలాల్లో వర్షం జాడే లేదు. పంటల సాగుకు అదును దాటి పోతుండగా.. సీజన్ పై ఆధార పడ్డ ఇతర రంగాలు సైతం వర్షాల కోసం దిక్కులు చూస్తున్నాయి.ఈసారి ఎల్నినో ప్రభావం రాష్ట్రంపై ఉంటుందని అధికారులు వివరిస్తున్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితులు కరవుకు సంకేతమని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రంలోనే రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వ్యవసాయ శాఖతో పలు దఫాలు సమావేశాలు నిర్వహించింది. అనంతరం అన్ని జిల్లా వ్యవసాధాకారులకు అత్యవసర ప్రణాళిక రూపకల్పనపై ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం ప్రభుత్వం ఓ నమూనాను కూడా ఇచ్చింది. దీని ప్రకారం జిల్లాల వారీగా వ్యవసాయ భూములు, నేలల స్వభావం, సాధారణ పంట విస్తీర్ణాలు, వర్షపాతం, భూగర్భ జలాలు, వేసిన పంలు, వర్షం లోటుతో కల్గిన నష్టాలను నివేదిస్తారు. అలాగే ఈనెల 10వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పటల నమోదును వ్యవసాయ శాఖ ప్రారంభించింది.

ఈ నివేదిక సైతం నెలాఖరు వరకు ప్రభుత్వానికి చేరనుంది. వీటి ఆధారంగా అత్యవసర ప్రణాళికపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అత్యవసర ప్రణాళికను ప్రకటించిన తర్వాత ఆయా భూముల్లో ప్రత్యామ్నాయ పంటలు పండించేందుకు అవసరం అయిన విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వమే పంపిణీ చేస్తుంది. పెసలు, పచ్చజొన్న, సజ్జలు, మినుములు, పొద్దు తిరుగుడు, నువ్వులు, ఆముదం, తదితర పంటల విత్తనాలు ఇందులో ఉంటాయి. కరవు దృష్ట్యా పశుగ్రాసం నిల్వలు, సరఫరా కొరత లేకుండా తాగునీటి సరఫరాకు చర్యలను ప్రత్యామ్నాయ ప్రణాళికలో నిర్దేశిస్తారు. గతంలో 2009–10లో తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడగా.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఇక్కడి అన్ని జిల్లాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి అత్యవసర ప్రణాళికలు అమలు చేసింది. తెలంగాణలో 23 జిల్లాల్లో కురవాల్సిన వానకంటే తక్కువగా కురవగా.. పది జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయింది. ఆ పది జిల్లాల్లోనూ కొన్ని మండలాల్లో వర్షపాతం లోటు ఎక్కువగా ఉంది. మొత్తం 612 మండలాలకు గాను.. 376 మండలాల్లో వర్షపాతం నమోదు అయింది. ఇందులో 39 మండలాల్లో లోటు అతి తీవ్రంగా ఉంది. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ ఈ పరిస్థితి లేదు. కురవాల్సిన వర్షం కంటే 20 నుంచి 59 శాతం వరకు తక్కువ పడితే లోటు గాను 60 నుంచి 99 శాతం వరకు తక్కువ కురిస్తే తీవ్రమైన లోటుగా పరిగణిస్తారు. జూన్ 1 నుంచి జులై 11వ తేదీ వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 197.5 మి.మీ కాగా, 150.4 మి.మీ కురిసింది. దీని ప్రకారం చూస్తే రాష్ట్రం మొత్తం మీద లోటు 24 శాతం మాత్రమే. కానీ మండలాల వారీగా చూసినప్పుడు 60 శాతానికి పైగా మండలాల్లో లోటు, ఎక్కువ లోటు ఉండడం ఆందోళన కల్గిస్తోంది.

# ఇక ఆర్టిఫిషియల్ యాంకర్...

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

వార్తలు చదువుతున్నది" అని చెబుతుంటే మన ముందు తరం వాళ్లు చెవులు రిక్కించి మరీ రేడియో ఆన్ చేసుకుని న్యూస్ వినే వాళ్లు. టీవీ వచ్చాక అందరూ వార్తలు చూడడం మొదలు పెట్టారు. ఆ తరవాత టెక్నాలజీ మారుతూ వచ్చింది. న్యూస్ ఛానల్స్ పెరిగాయి. జర్నలిజం అప్‌డేట్ అయింది. న్యూస్ ప్రజంటేషన్‌లో ఎన్నో మార్పులు వచ్చాయి. వార్తలకు అదనపు హంగులు జోడించడం ట్రెండ్ అయింది. మరి ట్రెండ్ ఎప్పుడూ ఒక్కటే ఉండదుగా. అప్‌డేట్ అవుతూనే ఉంటుంది. ఈ క్రమంలోనే అందరినీ ఆశ్చర్యపరిచే ట్రెండ్ ఇప్పుడు మొదలైంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీతో తయారు చేసిన యాంకర్‌లతో వార్తలు చదివిస్తున్నాయి న్యూస్ ఛానల్స్. ప్రపంచంలోనే తొలిసారి చైనాలో 2018 ఫిబ్రవరిలో జిన్హూ అనే న్యూస్ ఏజెన్సీ తొలి ంఎ యాంకర్‌ని ఇంట్రడ్యూస్ చేసింది. అందరూ ఇది చూసి నివ్వెరపోయారు. ఇప్పుడిదే టెక్నాలజీతో ఇండియాలోని న్యూస్ ఛానల్స్ కూడా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యాంకర్‌లను తెరపైకి తీసుకొస్తున్నాయి. వాటితో వార్తలు చదివిస్తున్నాయి. భారత్‌లో ఒడిశా టీవీ ఇటీవలే లిసా పేరిట ంఎ ఒనిఇష్ట్రనీతీని ప్రవేశపెట్టింది. ఒరియాతో పాటు ఇంగ్లీష్‌లోనూ ఈ యాంకర్ వార్తల్ని గడగడా చదివేస్తోంది. ఆమె ంఎ తయారు చేసిన యాంకర్ అంటే ఎవరూ నమ్మలేరు. అంత మాయ చేసేసింది టెక్నాలజీ. చాలా సహజంగా వార్తల్ని చదివేసింది.

చీరకట్టు, బొట్టుతో కట్టి పడేసింది. ఒరియా, ఇంగ్లీష్ మాత్రమే కాదు. అతి త్వరలోనే మరి కొన్ని భాషల్లోనూ ఈ ంఎ యాంకర్ వార్తలు చదివేస్తుందని ఒడిశా టీవీ వెల్లడించింది. అంతకు ముందు ఓ హిందీ న్యూస్ ఛానల్ కూడా ంఎ యాంకర్‌ని ఇంట్రడ్యూస్ చేసింది. కన్నడలోనూ ఓ న్యూస్ ఛానల్ సౌందర్య పేరిట ంఎ యాంకర్‌తో వార్తలు చదివిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో కువైట్ న్యూస్ పేరుతో ఓ ంఎ యాంకర్‌ని పరిచయం చేసింది. అంతకు ముందు మార్చి నెలలో చైనాకు చెందిన పీపుల్స్ డెయిలీ ఛానల్ రెన్ పేరుతో ఓ యాంకర్‌ని తెరపైకి తీసుకొచ్చింది. ఆడియెన్స్‌తో ఇంటరాక్ట్ అవడం ఈ యాంకర్ స్పెషాల్టీ. నిజానికి...డెవలపర్స్ కి ఇలా యాంకర్‌లని క్రియేట్ చేయడం చాలా సులువైన పనే అంటున్నారు ఎక్స్‌పర్ట్‌లు. వీటితో లాభమేంటంటే...24 గంటల పాటు రెస్ట్ లేకుండా వీటితో వార్తలు చదివించొచ్చు. పైగా మల్టిపుల్ లాంగ్వేజెస్‌లో. మరో హైలైట్ ఏంటంటే..ఓ సారి తప్పు చదివితే దాన్ని కరెక్ట్ చేసుకుని ఇంకెప్పుడూ అలా చదవకుండా ప్రోగ్రామింగ్ చేసుకోవచ్చు. అయితే...ఈ ంఎ యాంకర్‌ల వల్ల అసలు యాంకర్ల ఉద్యోగాలకు ఎసరు తప్పదేమో అన్న ఆందోళన మొదలైంది. ఇప్పటికే కొన్ని ఇండస్ట్రీల్లో మనుషులకు బదులుగా టెక్నాలజీయే అన్ని పనులు చక్కబెడుతోంది. మైక్రోసాఫ్ట్, ఐబీఎం, గూగుల్ లాంటి బడా కంపెనీలు ంఎ వచ్చాక కొంత మంది ఉద్యోగులను తొలగించాయి. ఈ ఏడాది అమెరికాలో జరిగిన లేఆఫ్‌లకు 5% వరకూ ంఎ కారణంగా ఉంది. అలా అని అప్‌డేటెడ్‌గా లేకుంటే మార్కెట్‌లో అవుట్‌డేట్ అవుతాం కదా అని బదులిస్తున్నాయి ఆయా సంస్థలు. మొత్తానికి ప్రస్తుతానికి ంఎ యాంకర్ల ట్రెండ్ మాత్రం గట్టిగానే నడుస్తోంది.

## జిపి కార్మికుల పోరాటానికి అండగా ఉంటాం

### న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి

### తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి



జగిత్యాల –ప్రభాత సూర్యుడు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాట సమ్మెకు అండగా ఉంటామని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయం ఎదుట జరుగుతున్న కార్మికుల సమ్మెలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.తెలంగాణ ఉద్యమ రథసారథి, జనసమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం నాయకత్వంలో కార్మికుల సమ్మెకు అండగా ఉండి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా కార్మికుల సమస్యలు నెరవేరే దాకా పోరాటం చేస్తామన్నారు. పంచాయతీ కార్మికులు ఎలాంటి బెదిరింపులకు, ప్రలోభాలకు లొంగకుండా న్యాయపోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగించాలని సూచించారు.

## ఎమ్మెల్యే రఘునందన్ రావు అందోళన

సిద్దిపేట –ప్రభాత సూర్యుడు : సిద్దిపేట జిల్లా తొగుట తహశీల్దార్ కార్యాలయం వద్ద దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆందోళనకు దిగారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు మద్దతుగా ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆందోళన చేసారు. ఆదనపు టీఎంసీ కోసం భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెక్కులు వెంటనే ఇవ్వాలని భూనిర్వాసితులు ఆందోళన చేసారు. చెక్కులు వచ్చినా నిర్వాసితులకు ఎందుకు ఇవ్వడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మండిపడ్డారు. వెంటనే నిర్వాసితుల కు చెక్కులు ఇవ్వాలని రఘునందన్ రావు డిమాండ్ చేసారు.

## తిరుపతి రెడ్డి కిడ్నాప్ కేసులో దర్యాప్తు వేగవంతం

మేడ్చల్ –ప్రభాత సూర్యుడు : బీజేపీ నేత తిరుపతి రెడ్డి కిడ్నాప్ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసారు. ల్యాండ్ వివాదాలే కిడ్నాప్ కు కారుణంగా భావిస్తున్నారు. మామిడి జనార్దన్ రెడ్డి పై తిరుపతి రెడ్డి కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జనార్ధన్ రెడ్డి కి, తిరుపతి రెడ్డి కి మధ్య సివిల్ తగాదాలు వున్నాయి. తిరుపతి రెడ్డి కి చెందిన మూడు ఎక్కరాల భూమిని కబ్జాకు మామిడి జనార్ధన్ రెడ్డి ప్రయత్నించాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అల్వాల్ సర్వే నెంబర్ 571, 565, 563 లో మూడు ఎకరాల స్థలం వుంది. మామిడి జనార్దన్ రెడ్డిపై మూడు కమిషనరేట్ పరిధిలో 15 కుపైగా భూకబ్జా కేసులు వున్నాయి. తాజాగా జనార్ధన్ రెడ్డిపై పిడి ఆక్ట్ నమోదుకు సైబరాబాద్ పోలీసులు సిఫార్సు చేసారు. తిరుపతి రెడ్డి కిడ్నప్ పై ఇంకా ఆచూకి లభించలేదు. తిరుపతి రెడ్డి కి ఏదైనా జరిగితే ఎమ్మెల్యే మైనంపల్లి, జనార్ధన్ రెడ్డి భాద్యులు అంటూ తిరుపతి రెడ్డి కుటుంబికులు ఆరోపించారు.

### ఢిల్లీ పబ్లిక్ స్కూలు లో

## విధ్వంసం సృష్టించిన విద్యార్థి సంఘాలు

ఖమ్మం –ప్రభాత సూర్యుడు : ఖమ్మం నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆ స్కూల్ పై విద్యార్థి సంఘాలు ఫర్నిచర్ ను మరియు స్కూలు బస్సు లను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న డీఈఓ సోమశర్మ అక్కడికి చేరుకున్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు పర్మిషన్ ఉందని దీన్ని శాంతియుతంగా మాట్లాడుకోవాలని విద్యార్థి సంఘాలకు నచ్చచెప్పారు.

## కాంగ్రెస్ అందోళన?కేసీఆర్ దిష్టిబొమ్మ ఉరితీత

ఆదిలాబాద్ –ప్రభాత సూర్యుడు :

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగురామన్న దిష్టి బోమ్మలను ఉరితీశారు కాంగ్రెస్ నాయకులు. సినిమా రోడ్డులో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న. దిష్టి బోమ్మలని హోర్డింగ్ కు ఉచిత విద్యుత్ ఇవ్వడంలో సీఎం కేసీఆర్ విఫల మయ్యారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సర్కారు తీరును నిరశిస్తూ దిష్టి బోమ్మలను దగ్ధం చేశారు. నిన్న ఆదిలాబాద్ లో రేవంత్ రెడ్డి దిష్టిబోమ్మను ఉరివేసివేలాడ దీశారు. ఈ రోజు దానికి ప్రతిగా సీఎం, కేసీఆర్, ఎమ్మెల్యే రామన్న దిష్టిబోమ్మలను ఉరి వేసి వేలాడదీశారు. మ్మెల్యే రామన్న కు కాంగ్రెస్ నాయకుడు సాజిద్ ఖాన్ హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో బిఆర్ ఏస్ నాయకులకు బుద్ధి చెబుతామన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులివ్వండి

### ఎమ్మెల్యే సంజయ్ ను కోరిన కండ్లపల్లి గ్రామస్తులు

జగిత్యాల – –ప్రభాత సూర్యుడు :

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులివ్వాలంటూ కండ్లపల్లి గ్రామస్టులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఎంఎస్ఎస్పీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం సారథ్యంలో వెళ్లిన కండ్లపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నామని దీనికి సరిపడా నిధులు మంజూరు చేయాలని కోరారు. వీరి అభ్యర్థనను స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నిధుల మంజూరికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత శేఖర్, సంఘం అధ్యక్షులు గెగ్గర్ల నర్సయ్య, దుమాల గంగరాజం, మల్యాల నర్సయ్య, కోత్తురి నారాయణ, దండు శంకర్, దొనకొండ నర్సయ్య, దినకొండ నరేష్, బొమ్మేనా లక్ష్మణ్, వెల్మల మనోజ్ పెద్దలు పాల్గొన్నారు.

# మున్నూరుకాపుల సంక్షేమానికి సహకరిస్తా

### కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మెట్ పల్లి – ప్రభాత సూర్యుడు : మున్నూరు కాపులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి వారి సంక్షేమానికి సహకరిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు,సంఘ నాయకులు ఎమ్మెల్యేను కలిసి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థులకోసం హాస్టల్,జిల్లా సంఘ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయింపును ,అందుకు తగిన నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి మంత్రి కొప్పుల ఈశ్వర్ తో,జిల్లా ఎమ్మెల్యేలతో మాట్లాడి సాధ్యమయినంత త్వరలోనే స్థలం,అందుకు తగిన నిధులు కేటాయింపు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా రైతు బంధు,రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంట్ వంటివి అమలు చేస్తున్నారని,వీటి ఫలాలు వ్యవసాయం పైనే ఆధారపడిన మున్నూరు కాపులకే ఎక్కువ దక్కుతున్నాయన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మున్నూరు కాపులకు తగినగుర్తింపునిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సత్వర స్పందన పట్ల మున్నూరు కాపుల తరపున హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 60 వేలకు పైగా మున్నూరు కాపు కుటుంబాలున్నవని, సమావేశాల నిర్వహణకు, విద్యార్థుల కోసం హాస్టల్ వసతి ఆవశ్యకతను వివరించారు. తమ సంఘ నాయకులు కోరిన వెంటనే స్థల కేటాయింపుకు, నిర్మాణం కోసం నిధులు త్వరలోనే మంజూరు కు కృషి చేస్తామనడం పట్ల ఎమ్మెల్యే కు తమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో అన్ని మండలాల్లో,గ్రామాల్లో బీసీ వర్గాల కమ్యూనిటీ హాళ్లకు నిధులు మంజూరు చేయడం తో పాటు, ఉద్యోగులకు, పెన్షనర్ల కు తోడ్పాటు అందించడంను ప్రస్తావిస్తూ ఆదర్శ ఎమ్మెల్యే గా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం,సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,విద్యావంతుల వేదిక కన్వెనర్ సాసల మల్లికార్జున్, జిల్లా నాయకులు చిట్ల రమణ, కొల శ్రీనివాస్, ఒజ్జెల బుచ్చిరెడ్డి,డాక్టర్ వెంకట్ రెడ్డి,డబ్బా రమేష్,తోట నారాయణ,దొరిశెట్టి రాజేష్,పుప్పాల ప్రభాకర్, షేర్ నర్సా రెడ్డి, లక్ష్మినారాయణ, మార్గం నరేశ్, హన్మాండ్లు, లైసెట్టి వెంకట్,పుప్పాల కిషోర్ కుమార్,పిట్ట ధర్మరాజు, బొడ్ల ఆనంద్,ఒజ్జల శ్రీనివాస్, గంగాధర్,లోలపు ప్రవీణ్, ధోనికేల నవీన్, జిల్లా, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 3 రోజుల పాటు మద్యం షాపుల బంద్

హైదరాబాద్,– ప్రభాత సూర్యుడు : మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్. రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసి ఉంచాలని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. వచ్చే ఆదివారం హైదరాబాద్లో బోనాల పండుగ నేపథ్యంలో ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జూలై 16, 17, 18 తేదీల్లో మద్యం దుకాణాలు తెరవరాదని.. సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్ జోన్లలో జూలై 16వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయి. 17వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్. అలాగే సౌత్ జోన్ పరిధిలో 16వ తేదీ ఉదయం నుంచి అమలులోకి రానున్న ఈ ఉత్తర్వులు 18వ తేదీ ఉదయం 6 గంటల వరకు కొనసాగనున్నాయి. మద్యం షాపులను నిర్దేశించిన సమయాల్లోనే మూసివేయాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. భాగ్యనగరంలో ప్రత్యేక సంస్కృతికి ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాలు అంగరంగ వైభవంగా ప్రారంబమయ్యాయి. హైదరాబాద్లో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్ చేయనున్నారు. బోనాల పండుగ సందర్భంగా జంటనగరాల్లో ఈ నెల 16వ తేదీ ఉదయం నుంచి 17వ తేదీ 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్ చేయనున్నారు. దీన్ని ఈ రెండు రోజుల పాటు అమలు చేయాలని పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారు. ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో జంటనగరాల్లో జరిగే జాతరలు వైభవంగా జరుగుతాయి. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రెండు రోజులు బంద్ పాటించాలని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. వైన్ షాపులతో పాటు మద్యం అందించే బార్లు, క్లబ్బులు, పబ్బులను కూడా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలన్నీ పూర్తిగా బంద్ కానున్నాయి. బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని వైన్ షాపులను మూసి వేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి తగాదాలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు మహంకాళి పీఎస్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూంను పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేసి సీసీ కెమెరాల నిఘా పెంచారు. దాదాపు 5 లక్షల మంది బోనాలు సమర్పిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

## బీజేపీ నేత సుహాసినీ రెడ్డి అందోళన

ఇచ్చోడ –ప్రభాత సూర్యుడు :

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. వసతిగృహంలో కనీస మౌలికవసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ముందు జాతీయ రహదారిపై బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి బైఠాయించారు. సుహాసిని రెడ్డి, బీజేపీ కార్యకర్తలను అదుపులో తీసుకునే క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. వసతిగృహంలో విద్యార్థినులకు కనీసం స్నానం చేయటానికి నీరు లేదని, సరైన మరుగుదొడ్లు లేక ఆరు బయట విద్యార్థినులు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఉందని సుహాసిని రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థినుల తల్లితండ్రులు కోరడంతో రెసిడెన్షియల్ వసతిగృహాన్ని సుహాసిని రెడ్డి సందర్శించిన క్రమంలో దారుణమైన పరిస్థితితులను ఎదుర్కుంటున్నామని సుహాసిని రెడ్డి దృష్టికి విద్యార్థినులు తీసుకవచ్చారు.

## కార్ల దొంగల అరెస్టు

బాలానగర్ –ప్రభాత సూర్యుడు :

జల్సాలకు అలువాటు పడి ఈజీ మనీ కోసం కార్లను కిరాయికి తీసుకొని వాటిని తనఖా పెటే ముఠాను పోలీసులు అరెస్టు చేసారు. శాపూర్ నగర్ లోని బాలానగర్ డిసిపి కార్యాలయంలో బాలానగర్ డిసిపి శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్లను కిరాయికి తీసుకొని వాటిలో ఉన్న జీపీఎస్ సిస్టమ్ ను తొలగించి, కార్లను మరో పార్టీ వద్ద తాకట్టు పెట్టి అందినంత నగదుతో ఉడాయించే ముఠాను అరెస్ట్ చేసిన బాలానగర్ ఎస్వోటీ , సనత్ నగర్ పియస్ పోలీసులు.

ముఖ్యంగా ఈ ముఠా ఎస్ ఆర్ నగర్, సనత్ నగర్, జగద్గిరిగుట్ట, బాచుపల్లి పియస్ పరిధులలో కార్లను కిరాయికి తీసుకొని నేరానికి పాల్పడుతున్నారని పక్కా సమాచారంతో బాలానగర్ ఎస్వోటీ , సనత్ నగర్ పియస్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారని, ఇద్దరు నింధితులు ప్రవీణ్ కుమార్(39), మహమద్ ఓమర్(28) లను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి వివిద కపెనీలకు చెందిన 16కార్ల స్వాధీనం చేసుకున్నారని డిసిపి తెలిపారు.

మరో నింధితుడు అహ్మద్ అలీ పరారీలో ఉన్నాడని తెలిపాడు. వీటి విలువ సుమారు కోటి పది లక్షలు(?1,10,00,00/–) వరకు ఉంటుందని, ప్రజలు కార్లను కిరాయికి ఇచ్చేటప్పుడు అన్ని విధాలుగా అడ్రస్ ప్రూఫ్ లు చెక్ చోసుకొని ఇవ్వాలని తెలిపారు.

### లక్ష్మీపూర్ బిసి గురుకులంలో

## ఘనంగా బోనాల పండుగ



జగిత్యాల –ప్రభాత సూర్యుడు : ప్రపంచ మానవాళి క్షేమాన్ని కోరుతూ లక్ష్మీపూర్లోని మహాత్మా జ్యోతిబాపులే బిసి బాలికల గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ బోనాలను చేపట్టారు. ప్రిన్సిపల్ మమత నెత్తిన బోనాలను ఎత్తుకొని ముందుకు సాగగా పోచమ్మ బోనాల కార్యక్రమం ఆసాంతం లక్ష్మీపూర్ గ్రామస్తులను ఆకట్టుకొంది. లక్ష్మీపూర్ గ్రామ పోచమ్మ కు గురుకులం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమముతో గురుకుల విద్యా సంస్థ గ్రామ ప్రజల సంక్షేమాన్ని కోరుతున్నారన్న భావన స్థానికుల్లో నెలకొంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత మాట్లాడుతూ గ్రామీణ ప్రజల దేవత పొచమ్మ అని ఎందరో విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి గురుకులంలో ఉంటారని వీరందరి గ్రామదేవతను గుర్తుచేసి విద్యార్థుల విశ్వాసాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని అందులో భాగమే పోచమ్మ బోనాలని ప్రిన్సిపాల్ మమతా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల టీచర్స్ తోపాటు విద్యార్థినిలు, సిబ్బంది ఉన్నారు.

## గ్యాస్ లీకేజీ ఘటనలో నలుగురు మృతి

దోమలగూడ –ప్రభాత సూర్యుడు :

గ్యాస్ లీకేజీ అయి మంటలు అంటుకున్న ఘటనలో మృతుల సంఖ్య నాలుగుకు చేరాయి. దోమలగూడ రోజ్ కాలనీలో ఈనెల 11వ తేదీన పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీకేజీ అయి మంటలు అంటు కొని ఏడు మందికి తీవ్ర గాయాలు అయిన విషయం తెలిసిందే. వారికి గాంధీ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. గాయపడిన శరణ్య చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. శుక్రవారం నాడు తీవ్రంగా కాలిన గాయాలు అయిన పద్మ (53), ఆమె కూతురు ధనలక్ష్మి (28), ధనలక్ష్మి కుమారుడు అభినవ్ (7) లు గాంధీ ఆసుపత్రిలో చికత్సపొందుతూ మృతి చెందారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215